# వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం



**పీలేరు, మార్చి 30 ప్రభాతవార్త:**

స్థానిక ప్రకాశం వీధి, సదుం మార్గంలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆల యం, శ్రీసీతారామాలయం వద్ద నుంచి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉద యం 10గంటలకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించి క్రాసురోడ్డు వరకు జై శ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ భక్తులు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఆలయాల వద్ద శ్రీసీతారాముల కళ్యాణం ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా ఉత్సవ మూర్తులకు మంగళవాయిద్యాల మద్య వేదమంత్రోచ్చారణల మద్య శోభాయమానంగా లోక కళ్యాణం చేయించారు. ఉభయదారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారాముల కళ్యాణం తిల కించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను పుష్పపల్లకిలో పట్టణంలో నగరోత్సవం నిర్వహించారు. భక్తులు రామభజనలు చేస్తూ పురవీధులలో ఊరేగింపు చేశారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 31 మార్చి 2023




తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును సత్కరిస్తున్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా



కోదండరామలయంలో మంత్రి రాంబాబు





# రామనామస్మరణలతో మార్మోగిన కోదండ రామాలయం

## కోదండరాముని దర్శించుకున్న ప్రముఖులు

## శాస్త్రోక్తంగా ఆంకురార్పణ

**ఒంటిమిట్ట, మార్చి 30 ప్రబాతావార్త:**

స్థానిక కోదండరామాలయం గురువారం రామనామస్మ రణలతో మార్మోగింది. శ్రీరామనవమి సందర్భంగా పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కోదండరామున్ని దర్శించు కున్నరు. శ్రీరామనవమి సందర్భంగాఆలయంలో వేకువజా మునే ఆభిషేక ం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకు వజామునే ఆలయాన్ని శుద్ది చేసి, వ్యాసాభిషేకంచేశారు. తరువాత రామనవమి ఆస్థానం, స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆర్చకులు రాజేష్ బట్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి శాస్త్రోక్తంగా ఆంకురార్పణ జరిగింది. సీతారాముల ఉత్సవ మూర్తులను సర్వాంగ సుం దరంగా ఆలకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూ.,కలశం ప్రతిష్ట, కలశ పూజ, వాసుదేవ పుణ్యాహావచ నం, కంకణదారణ చేశారు. ఆనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కంకణభట్టార్ రాజేష్‌కుమార్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. నవమి సందర్భంగా కోదండరామున్ని పలువురు ప్రముఖులు దర్శించుకు న్నారు. ఉదయం రాష్ట్ర మంత్రి ఆంబటి రాంబాబు, జిల్లా జడ్జిలు గీత, ప్రదీప్ కుమర్,కవితా, తదితరులు విచ్చేశారు. భక్తులు తెల్లవారు జామునుంచే క్యూలైన్‌ల లో బారులు తీరి కోదండరామున్ని దర్శించుకున్నరు. క్యూలైన్‌లో వున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా టిటిడి ఆదికారులు తగిన చర్యలు తీసుకున్నరు. నీళ్ళ ప్యాకెట్, మజ్జిక ప్యాకెట్‌లె క్యూలైన్‌లలో బక్తులకు ఆందజేశారు. నేడు ద్వజారోహణం మార్చి 31వ తేదీన ఉదయ ం 8నుండి 9గంటల మద్య వృషభల గ్నంలో ధ్వజారోహణం జరుగుతుంది. సాయంత్రం 3నుండి 5 గంటలవరకు కవి సమ్మేళనం , రాత్రి 7నుండి9 గంటలవరకు శేస వాహన సేవ నిర్వహిస్తారు. ప్రతి రోజు ఉదయ ం 8నుండి 10 వరకు రాత్రి 7నుండి 9 గంటల వరకు వాహన సేవ లు జరుగనున్నాయి. ఈ కర్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేస్‌బాబు, సూపరింటేండెంట్ వేంకటేశయ్య,సుబ్రమణ్యం తదితరులుపాల్గొన్నారు.

కోదండరామునిసన్నిదిలో మంత్రిఆంబటి రాంబాబు



పట్టు వస్త్రాలు తీసుకోస్తున్న ఎమ్మెల్యే, జెడ్‌పి చైర్మన్


స్థానిక కోదండరామాలయన్ని రాష్ట్ర మంత్రి ఆంబటి రాంబాబు సందర్శిం చారు. ఈసందర్భంగా ఆలయ ఆర్చకులువీణరాఘవాచార్యులు, శ్రావన్‌కుమార్‌లు స్వాగతం పలికి ఆలయ మార్యదలు చేశారు. ఈసందర్భంగా మంత్రి స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి రాం బాబు మాట్లాడుతూ శ్రీరామనవమి రోజున కోదండరామున్ని దర్శించుకోవడం సంతోషంగా వుందన్నారు.ఈ కార్యక్రయంలో ఎంపిపి గడ్డంజనార్ధన్‌రెడ్డి,పెన్న సి మెంట్ ఆదినేత వేణుగోపాల్‌రెడ్డి, సిఐ పురుషోత్తం రాజు, తదితరులుపాల్గొన్నారు.


**కోదండరామునికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జెడ్‌పి చైర్మన్**

స్థానిక కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సీతారామల క్ష్మణులకు రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి, జెడ్‌పి చైర్మన్ ఆకే పాటి ఆమర్‌నాద్‌రెడ్డిలు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈసందర్బంగా ఆలయ ఆర్చకులు వీణరాఘవాచార్యులు. శ్రావన్‌కుమార్‌లు వారికి స్వాగతం పలికి ఆలయ మార్యాదలు చేశారు. ఈసందర్భంగ వారు స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం వారు ముత్యాల తల ంబ్రాలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర డైరక్టర్‌లు ఇరగంరెడ్డిసుబ్బారెడ్డి,ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, సిద్దవట ం మార్కెట్









అది వత్తలూరుకు వెళ్లే ప్రధాన రహదారి. కొమ్మివారిపల్లె గ్రామానికి వెళ్లే రహదారి. రోడ్డుపక్కనే సెంటు 4 నుంచి 5 లక్షలు పలుకుతోంది. అది ప్రభుత్వ భూమి అని అందరికి తెలుసు. ఆక్రమణ జరుగుతున్నా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. గ్రామ పంచాయతి సచివాలయ అధికారులకు పట్టలేదు. ఫలితంగా ఆక్రమణలు వెలిశాయి. మామూలుగా కాదు.. కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో దర్జాగా పునాదులు లేశాయి. అంతటితో ఆగకుండా ఎన్‌టిఆర్ కాలనిలో కూడ రోడ్డుపక్కనే అక్రమ నిర్మాణాలకు మరొకరు శ్రీకారం చుట్టారు. స్థానికులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. రెవెనూ్య అధికారులను కూడ ఆక్రమణదారులు ఖారు చేయడంలేదు. చివరకు పోలీసులు వెళితే అక్రమ నిర్మాణ పనులు ఆగాయి. ఇది రాజంపేట మండలం కూచివారిపల్లె పంచాయతిలో వత్తలూరు రోడ్డులో జరుగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణ దందా ఇది.

# ప్రధాన రహదారి పక్కనే కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ

**తహశిల్దారును ఖాతరు చేయని ఆక్రమణదారులు - పోలీసుల జోక్యంతో ఎన్‌టిఆర్ కాలనిలో ఆగిన నిర్మాణం**







వత్తలూరు రోడ్డు పక్కనే ప్రభుత్వ భూమిలో భారీగా పునాదులు, ఎన్‌టిఆర్ కాలనిలో అక్రమంగా కడుతున్న , సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు, రెవెన్యూఅధికారులు నిర్మాణం

**రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో దాదాపు కూచివారిపల్లె పంచాయతి కలిసిపోయింది. దీనికితోడు రహదారికి పక్కనే ఉన్న స్థలాలకు విలువ పెరిగింది. ఫలితంగా ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను పడింది. కా దంటే తమకు పరిచయం ఉన్న నేతలను అడ్డుపె ట్టుకొని ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. పట్టపగలే కోట్ల విలువైన అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కూచివారిపల్లె పంచాయతిలోని ఎన్‌టిఆర్ కాలనిలో సర్వేనంబరు 1584లో గత 6 నెలలుగా నిర్మాణాలు జోరుగా జరిగాయి. కొమ్మివారిపల్లెకు వెళ్లే రహదారి పక్కనే 45 సెంట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అయినా రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించారు. పలుమార్లు రెవెన్యూ అధికా రులు కొందరు హెచ్చరించడం, కొద్దికాలం నిలపడం, మరలా సద్దుమనిగిన తర్వాత అక్రమ నిర్మాణాలు జరగడం పరిపాటిగా మారింది. పునాదులు నిర్మించిన స్థలానికి కొద్ది దూరంలోనే ఆంజనేయస్వామి ఆల యం కోసం కొన్ని పనులు జరిగాయి. రోడ్డు పక్కనే స్థలం ఉండడంతో గుట్టుచప్పుడు కాకుండా 3 రోజుల క్రితం పనులు చేపట్టారు. ఈ విషయం రెవెన్యూ అధి కారుల దృష్టికి వెళ్లింది. గురువారం ఉదయం రెవె న్యూ అధికారులు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పనులు చేస్తున్నవారిని నిలిపివేయాల ని ఆదేశించారు. తమ దగ్గర పట్టా పత్రం ఉందని చూపించారు. దీంతో అధికారులు కార్యాలయానికి వెళ్లి పరిశీలించారు. నిర్మాణ పనులు చేపడుతున్న వారివద్ద ఉన్న పట్టా పత్రం నకిలీదని తేలిపోయింది. రెవెన్యూ అధికారులు వెళ్లిన వెంటనే మరలా పనులు ప్రారంభించారు. దీంతో సంఘటన స్థలానికి అధికారు లు చేరుకొన్నారు. ఆక్రమణదారులు ఖాతరు చేయలే దు. తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి స్వయంగా ఫోన్‌చేసి వార్నింగ్ ఇచ్చారు. తహశిల్దారు హెచ్చరి కలను డోంట్‌కేర్ అన్నారు. ఇరువురు మధ్య చరవాణి లో వాగ్వాదం కూడ జరిగింది. దీంతో తహశిల్దారు రాజంపేట అర్బన్ పోలసులకు సమాచారం అందించారు. అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చేంతవరకు పనులు నిలిపివేయాలని హెచ్చరించి ఆధారాలు ఉంటే స్టేషన్‌కు తీసుకురావాలని ఆదేశించి వెళ్లారు. అర్బన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు వద్దకు తమవద్ద ఉన్న పత్రాన్ని తీసుకెళ్లి చూపించారు. మరణించిన ఓ విఆర్ఒ సంతకంతో ఈ పత్రం ఉన్నట్లు తేలింది. ఏది ఏమైనా కొందరు రెవెన్యూ అధికారుల ప్రేక్షకపాత్ర కారణంగా కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# దేశ చరిత్రలోనే సువర్ణ ఘట్టం

## - 30 లక్షల టన్నుల బెరైటీస్ ఉత్పత్తి తవ్వకాలు

## - ఆనందంలో ఏపీఎండీసీ యంత్రాంగం






ఏపీఎండీసీ బెరైటీసీ గని, ఎగుమతి సిద్ధంగా ఉన్న ఏ గ్రేడ్ ఖనిజం

**ఓబులవారిపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:**

దేశ చరిత్రలోనే మంగంపేట ముగ్గు రాయి గనుల నుంచి 30లక్షల టన్నుల బెరైటీస్ ఖనిజాన్ని ఉత్పత్తి తవ్వకా లు జరిగాయని సీపీవో వెంకటరమణ తెలిపారు. ఇటీవల మంగంపేటకు అరుదైన గౌరవం దక్కడంతో పాటు ఇదో సువర్ణ ఘట్టమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంత వరకు అధిక సంఖ్యలో ముగ్గురాయిని ఉత్పత్తి చేసిన దాఖ లాలు లేవన్నారు. అదే విధంగా ఏపీఎండీసీ అధికారులు, కార్మికులు, ఎండీ వెంకటరెడ్డి ఆదేశాల మేరకు రాత్రనక, పగ లనక సండే మండే తేడా లేకుండా ముగ్గురాళ్ల ఉత్పత్తిని వెలికి తీయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రపంచ మార్కెట్‌లోకి అతి సులువుగా తెప్పించడం ఈ ఖనిజానికి ఉ న్న డిమాండ్లను సదావకాశాలను సద్వినియోగం చేసుకొని కోట్ల రూపాయలు సంస్థకు ఆదాయాన్ని చూరగొనడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే కార్మికులకు, ఉద్యోగులకు ఇంత ఖనిజాన్ని ఉత్పిత్తి చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఆదర్శమూర్తి శ్రీరామచంద్ర మూర్తి - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, మార్చి 30ప్రభాతవార్త:**



కష్టాలెన్ని ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టని శ్రీరామచం ద్రుడిని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కోరారు. రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాల నీలో రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిం చిన సీతారాముల కళ్యాణంలో శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు స్వాగతం పలికి ఎమ్మెల్యే చేత పూజలు గావింపచేసి తీర్థప్రసాదాలు అందజే శారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సమస్య లు, సంక్షోభాలు ఎదరయినప్పుడు వాటిని భయపడి పారిపో కుండా ఎలా విజయాలు సాధించవో శ్రీరాముడు లోనాకిని చాటి చెప్పారన్నారు. జగత్తుకు కళ్యాణ సంస్కృతిని నేర్పి జంట సీతారాముల జంట అని అన్నారు. శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార క్రమంలో యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ రెడ్డి, మహేష్‌రెడ్డి, లయన్ యర్రపురెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు నరేంద్రారెడ్డి, నూకల సరసరాజు, శ్రీనివాసులు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి పౌరపాలికలో ఇంటి పన్నులు, ఖాళీగా ఉన్న జాగా బకాయిలు ఉన్నవాళ్లు వెంటనే పూర్తి మొత్తం చెల్లించాలి

**- వడ్డీ మాఫీ అవకాశం పొందండి- నేడు చివరి అవకాశం**

**- కమిషనర్ గంగా ప్రసాద్**

**రాయచోటి, మార్చి 30ప్రభాతవార్త:**



మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు కావన ఇంకా పన్నులు బకాయిలు చెల్లించని వారు మున్సిపల్ కార్యాలయ ఇంటి పన్నుల వసూలు కేంద్రంలోని గాని, మీ వార్డు సచివాలయ కార్యాల యంలో గాని చెల్లించి రశీదు పొందాలని రాయచోటి మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి 10 గంటల వరకు మున్సి పల్ కార్యాలయం నందు పన్నులు వసూలు కేంద్రం ప్రజల సౌకర్యార్థ ం తెరచి ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించిన పూర్తి వడ్డీ మాఫీకి శుక్రవారం ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉందని గుర్తు చేశారు.

# నేడు జాతీయ మీడియా సలహాదారుడు జిల్లా పర్యటన

**కడప, మార్చి 30 ప్రభాతవార్త :**



జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్ ఈ నెల 31 వతేదీ శుక్రవారం జిల్లాకు రాను న్నట్లు కలెక్టర్ వి. విజయ రామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన 30 వ తేదీ రాత్రి హైద రాబాద్ నుంచి రైలులో బయలుదేరి 31 వ తేదీన ఉద యం కడపకు చేరుకుంటారన్నారు. ఉదయం 10.00 గంటకు కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. అనంతరం రాత్రి 9 గంటలకు రైలులో హైదరాబాద్ వెళ్లనున్నారని తెలిపారు.

**అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం**

II లో

# వైద్య రంగానికి అవినీతి చీడ

**మానవత్వాన్ని మరచిపోయిన ప్రైవేట్ హాస్పిటళ్లు**

**రాయచోటి, మార్చి 30 ప్రభాతవార్త :**



వైద్యో నారాయణో హరి అన్నారు పెద్దలు. అంటే ప్రాణం కాపాడే వైద్యుడు దేవుడితో సమానం. మనిషి అనారోగ్యం పా లైతే బాగు చేయడంలో డాక్టర్లు మందులు హాస్పిటల్స్ ల్యాబ్ లు విలువైన పాత్ర పోషిస్తాయి ధనార్జనే వీటి ధ్యేయమైతే పరి స్థితి ఏమిటి. పేద బడుగు బలహీన వర్గాలు ఆరోగ్యం కోసం డబ్బులు ఎక్కడి నుంచి తేగలరు. పేదోడి అనారోగ్యం పరిస్థి తులను క్యాష్ చేసుకునేందుకు పుట్టగొడుగుల్లా వేలుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్ లను నియంత్రించే వ్యవస్థ పర్యవేక్షణ కొర బడుతున్నది. వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ లేని మూలంగా పేద ప్రజల సొమ్ము ఆసుపత్రుల పాలవుతుంది నిబంధనలు పాటించని ల్యాబ్ లు గాడి తప్పిన వైద్యం అర్హత లేని డాక్టర్లు మందుల కల్తీ తో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది మానవత్వాన్ని మరిచిపోయి రోగులను జలగల్ల పీక్కుతింటూ నిలువు దోపిడి చేస్తున్నారు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వైద్య రంగాన్ని కార్పొరేట్ వ్యవస్థ శాసిస్తుంది మెరుగైన సేవలు పేరి ట జనాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నాయి కొన్ని ప్రైవేటు ఆసుపత్రిలో కనీస స్థాయి సౌకర్యాలు లేనప్పటికి విస్తృత స్థాయి ప్రచారం చేసుకుంటూ రోగులను ఆకట్టుకుంటున్నా యి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లను మార్కెటింగ్ రెప్రెంటేటివ్‌గా నియమించుకొని వారికి పెద్ద ఎత్తున ఇన్సెంటి వులు కమిషన్ల చెల్లిస్తూ వారి ద్వారా రిఫర్ చేసే రోగుల నుండి ఈ కార్పొరేట్ ఆసుపత్రులు పెద్ద మొత్తములో వైద్య చికిత్స లు రోగ నిర్ధారణ పరీక్షలు పేరిట ఫీజులు గుంజుకు తినడం బహిరంగ రహస్యమే దీనికి తోడు చికిత్సలు అనంతరం అవ సరం లేని మందులను సైతం వీరికి అంటకడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు.

**కానరాని రెగ్యులర్ తనిఖీలు :**

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయకపోవడం వల్ల ఇష్టం వచ్చిన రీతిలో ఆసుపత్రులు నడుస్తున్నట్టు తెలుస్తుంది. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నెలకు ఓసారి తనిఖీ చేయడంతో పాటు వసతులు పరిశీలించాల్సి ఉన్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాదు ప్రైవేట్ ఆస్పత్రులు క్లినిక్ నిర్ధారణ పరీక్షల కేంద్రాలకు అనుమతులు ఇచ్చే అధికారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఉంటుంది .ఉదాహరణకు ఆసుపత్రులు ఎంతమంది వైద్యులు నర్సులు పని చేస్తారో పేర్కొంటూ వారి అర్హత ధ్రువపత్రాలను జతపర చాల్సి ఉంటుంది ఆసుపత్రిలో ఉన్న పరికరాలు జాబితా జీవ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు ఇవ్వాలి అధికారులు దరఖాస్తులను పరిశీలించి తని ఖీలు నిర్వహిస్తారు. కొన్నిచోట్ల డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ అండ్ మీడి యా ఆఫీసర్ మరికొన్నిచోట్ల స్టాటిస్టికల్ ఆఫీసర్ ఈ వ్యవహా రాలను పర్యవేక్షిస్తారు. సాధారణంగా డిప్యూటీ డిఎంహెచ్వో లేక డిఎంహెచ్ఓ ప్రత్యక్షంగా పర్యవేక్షించాల్సి ఉండగా అత్య ధిక చోట్ల కిందిస్థాయి అధికారులే తనిఖీలు చేపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వారు కోరినంత ముడుపులు ము ట్ట చెపితే నిర్దేశించిన గడువులోగా అనుమతి పత్రం వచ్చేస్తుం దన్న విమర్శలు ఉన్నాయి. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు ప్రకారం ఆసుపత్రిలో వసూలు చేసే రుసు ములు వివరాలతో బోర్డులో పొందుపరచాలి ఆమేరకే వసూ లు చేయాలి కానీ చాలా ఆసుపత్రిలో బోర్డులు కనిపించవు. ఓ పి చికిత్స గదుల అద్దె చెల్లించిన బిల్లులు ఎవరు డిశ్చార్జ్ చేసే సమయంలో కేవలం మందుల సిటీలను మాత్రమే రోగికి ఇస్తున్నారు. ఇతరత్రా వసూళ్లకు సంబంధించి బిల్లులు ఇవ్వడం లేదు దీనిని ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు కనీసం తనిఖీలు చేసిన దాఖలాలు కూడా లేకపోవడమే దీనంతటికీ కారణమని ప్రజల ఆరోపిస్తున్నారు.

# ఆసక్తిగా సాగిన కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య క్రికెట్







**రాయచోటి, మార్చి 30 ప్రభాతవార్త :**

క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ధృడత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య గురువారం అన్న మయ్య జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పెరేడ్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ టీంకు కలెక్టర్ కెప్టెన్‌గా వ్యవహరించగా ఎస్పీ టీమ్‌కు సంబంధించి ఎస్పీ కెప్టెన్‌గా వ్యవహరించారు. టాస్ గెలిచిన ఎస్పీ బ్యాటింగ్ ఎంచు కున్నారు. ఈ క్రికెట్ మ్యాచ్ ఆసక్తికరంగా కొనసాగింది. మొదటగా ఎస్పీ టీం బ్యాటింగ్ చేసింది. ఎస్పీ టీం 20 ఒవర్లలో 6 వికెట్లు కోల్పోయి 222 రన్‌లను సాధించింది. ఇందులో కలెక్టర్ బ్యాటింగ్ చేసి 11 రన్ లు కొట్టి క్రీడాకారులను ఆక ట్టుకున్నారు. ఆ తర్వాత 223 పరుగుల చేసింగ్ స్కోరుతో ఆటను ప్రారంభించిన కలెక్టర్ టీమ్ అన్ని వికెట్లు కోల్పోయి 112 పరుగులు సాధించి 111 రన్ ల తేడాతో ఒటమిని చవిచూసింది. ఆట సమయంలో బౌలింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆధ్వర్యం లో అత్యంత రసవత్తరంగా మారింది. 111 రన్నుల తేడాతో ఎస్పీ టీం గెలుపొందిం ది. కలెక్టర్ టీమ్ పై గెలుపొందిన ఎస్పీ టీంను కలెక్టర్ అభినందించారు. ఈ కార్య క్రమంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కదిరివాండ్లపల్లెలో శ్రీరామనవమి వేడుకలు


ప్రొద్దుటూరు మార్చి 30, ప్రభాతవార్త



యర్రగుంట్ల మండలంలోని కదిరివారిపల్లి గ్రామంలో గ్రామ యువత ఆధ్య ర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేశారు. మేళ తాళాలు, బాణసంచా పేలుళ్ల మధ్య సీత రాముల విగ్రహాలకు సాంప్రదాయ దుస్తులను ధరించి పల్లకి మోస్తూ ఊరంతా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ వేడుకలు

పెద్దతిప్ప సముద్రం మార్చి 30, ప్రభాతవార్త



ప్రతి ఏడాదికి శ్రీరామనవమి హిందువులకు ముఖ్యమైన పండుగను పెద్ద తిప్పసముద్రం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం రోజున మండల కేంద్రమైన పిటిఎంతో పాటు పలు గ్రామాల్లో ప్రజలు పండుగను వైభవం గా జరుపుకున్నారు. రెండు రోజులు ముందుగానే ఆలయాలకు రంగురంగుల దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. స్థానికంగా ఉన్న గ్రామ ప్రజలు ఆలయాలలోకి వెళ్లి పూజలు నిర్వహించి తమ ముక్కులను తీర్చుకున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### పుర వీధులలో శ్రీరాముని గ్రామోత్సవం

బద్వేలు, మార్చి 30 ప్రభాతవార్త :





శ్రీరామ నవమిని పురస్కరించుకొని వాడ వాడలా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మిద్దెవారిపాళెం రామాలయం లో సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన సీతారాముల కళ్యాణం మధ్యాహ్నం వరకు నిర్వహించి, అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. సీతారాముల కళ్యాణంలో సీత పడ్డ కష్టం, రాముడు ఏ విధంగా సీత కోసం అన్వేషణ చేశారు, పట్టాభిషేకం ఎలా కొనసాగిం దని వేద పండితులు భక్తులకు వివరించారు. మొదటగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం, వైభవంగా కళ్యాణం నిర్వహించి భక్తులకు కనువిందు కలిగేలా కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం పుర వీధులలో సీతారాముల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ప్రతి ఇంటికి సీతా, రామ, ఆంజనేయ, లక్ష్మణ, భరత, శత్రజ్ఞులు వెళ్ళడంతో కాయా కర్పూరం సమర్పించి వారు ఆయురారోగ్యంతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతి నారాయణ, లక్ష్మీ నారాయణ, వేముల నరసింహులు, ప్రసాద్, నానబాల వెంకటేశ్వర్లు, కత్తిహరి, పోలుసుధాకర్, వేముల హరి, వెంగల్‌రావు, శ్రీని వాసులు, సురేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో చలివేంద్రం ప్రారంభం

బద్వేలు, మార్చి 30 ప్రభాతవార్త :



పట్టణంలోని నెల్లూరు రోడ్ పద్మావతి మెడికల్ స్టోర్ వద్ద లక్ష్మీ నరసింహ స్వామి కుటుంబం ఆధర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని వేసవి తీవ్రత రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో చల్లటి నీరు ప్రజలకు అందించి వారి దాహార్థిని తీర్చాలనే సంకల్పంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పూజారి పెంచలయ్య స్వామి, ఏసిఎన్ కేబుల్ నెట్‌వర్క్ అధినేత రాగిమాను ప్రతాప్‌కుమార్ అన్నారు. ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్థిని తీర్చాలని వారు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, రమణారెడ్డి, ఎస్.వి.సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సముద్రాల విజయ్, సత్యనారాయణ, దర్శి సుబ్బరాజా, పెంచలయ్య, సుబ్బారెడ్డి, సత్య నారాయణ, పద్మనాభం, సురేష్, శ్రీధర్, శివ, కృష్ణ ప్లైవుడ్ శేఖర్, తేజా పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల కల్యాణ ఉత్సవం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:



శ్రీరామ నవమి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా సీతారామ దేవాలయాల్లో గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. పెసరపప్పు, బెల్లం పానకం ప్రసాదాలతో భక్తులకు పంచి పెట్టారు. ఉదయం నుంచి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు క్షీరాభిషేకం చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాములకు ఘనంగా కల్యాణం చేపట్టారు. అనంతరం భక్తులకు వడపప్పు, బెల్లం పానకం ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుర్నూతల గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవానికి రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాయచోటి మాజీ మార్కెట్ ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, రామాంజనేయులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో నవమి వేడుకలు

తంబళ్లపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో ఉదయం నుంచి వందలాదిగా భక్తులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేద్యాలతో పాటు సహస్ర నామార్చన ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు నిర్వహించారు. భక్తులు రామనామ సంకీర్తన నిర్వహించారు. అనంతరం శ్రీరాముల వారి ఉత్సవ విగ్రహాన్ని తంబళ్లపల్లె పురవీధుల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజన, భజనలు నిర్వహించారు. తదుపరి భక్తులకు పానకం, వడపప్పు, ప్రసాదం పంచి పెట్టారు. కోనవారిపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, కుక్కరాజుపల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సాయి బాబా ఆలయంతో పాటు మండలంలోని శ్రీరామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు గ్రామీణ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. మారుమూల ప్రాంతాల్లో శ్రీరామ భజనలు, శ్రీరామకోటి, కోలాటాలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి ఊరేగింపులు నిర్వహించారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎటిఎంను ప్రారంభించిన జ్వాలా నరసింహ శర్మ

మైదుకూరు మార్చి 30, ప్రభాతవార్త



మైదుకూరు పట్టణ పరిధి కడప రోడ్డులో నూతనముగా ప్రారంభించిన హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఏటిఎం ను గురువారం మైదుకూరు పట్టణానికి చెందిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వెల్లాల జ్వాలా నరసింహ్మా శర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎటిఎం సేవలు విని యోగదారులు అందరూ సద్వినియోగ పరుచుకోవలసినది గా విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

రాయచోటి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:



దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో స్థానిక వీరభద్ర స్వామి ఆలయంలో మాజీ ఛైర్మన్ ఎద్దుల లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీలోని స్వగృహంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెంపుల్ మాజీ ఛైర్మన్ ఇచ్చిన విందు మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. అత్యధిక మంది ముస్లిం మైనార్టీలున్న రాయచోటిలో రాత్రి ఇఫ్తార్ విందును ఇచ్చి ముస్లిం మైనార్టీలపై తమకున్న అభిమామాన్ని చాటు కున్నారు ఎద్దుల లక్ష్మీప్రసాద్. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు వతన్, సలీం, బీఎంకే అమీర్, ఫారుక్, షబ్బీర్, హజరత్ న్యూ ఆంధ్ర ముబారక్, ఫైరోజ్, షాజహాన్, కలీం, ఇక్బాల్ హుసేన్, అబ్బవరం మాజీ సర్పంచ్ రవీంద్రనాయుడు, చంద్ర పాల్గొన్నారు.

## జగనన్నకాలనీల్లో తాగునీటి సౌకర్యం

పెద్దతిప్ప సముద్రం, మార్చి 30 ప్రభాతవార్త



పిటిఎం మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో జగనన్న కాలనీ లేఔట్ లో అర్హులైన వారికి మంజూరైన ఇండ్ల నిర్మాణాల పనులు కొనసాగుతున్న తరుణంలో కాలనీలో ఉన్న ప్రజల కోసం నూతనంగా పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టి బోరుకు మోటర్ బిగించి ప్రజల అవసరాలకు అనుగుణంగా గురువారం త్రాగునీరు పుష్కలంగా బోరులో పడ్డాయని పైపులైన్ ద్వారా నీరు బాగా ఉప్పొంగే విధంగా పనులు చేపట్టినట్లు స్థానిక సర్పంచ్ బాబురెడ్డి. ఎంపీటీసీ సుజాత సుబ్రహ్మణ్యం తెలిపారు. వారు మాట్లాడుతూ' జగనన్న ఇండ్ల నిర్మాణాలకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులను వీలైనంత తొందరలో పూర్తి చేయాలని ప్రస్తుతం త్రాగునీరు కాలనీ వాసులకు ఏర్పాటు చేశామని వారు కోరారు. కార్యక్రమంలో వార్డ్ నెంబర్ శివప్రసాద్ మెకానిక్ శ్రీనివాసులు. కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో కళ్యాణ..వైభోగం

కలికిరి, మార్చి 30 ప్రభాతవార్తః



శ్రీసీతా రాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం శ్రీరామ నవమి సందర్భంగా పంచాయతీలలో ఉన్న అన్ని రామాలయాలలో స్థానిక ప్రజలు ప్రత్యేక అలంకరణలతో అలంకరించారు. గురువారం ఉదయం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవాయిద్యాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించి శ్రీసీతా రాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. రాజు వారిపల్లెలో శ్రీనివాస కళాశాల ఛైర్మన్ వెంకటరెడ్డి , తనయుడు శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కలికిరి క్రాసులో ధర్మకర్త ఉమామహేశ్వరరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో, మర్రి కుంటపల్లె పంచాయతీ నడింపల్లె గ్రామంలో ఆలయ ధర్మకర్త బొజ్జా వీరభద్రయ్య సతీమణి రమాదేవిల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణమహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. అన్ని పంచాయతీలలో స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## శేషుడిపై శాంతి స్వరూపులైన శ్రీసీతారాములవారు


వాల్మీకిపురం, మార్చి 30 ప్రభాతవార్తః



శ్రీపట్టాభిరాముని సాలికట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం శేషుడిపై శాంతి స్వరూపుడైన శ్రీరాముడు అధిరోహించి తన తేజస్సుతో వాల్మీకి క్షేత్రంలోని తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతకు ముందు ఆలయంలో విశేష పూజలు అనతరం ఉదయం 9 గంటలకు సర్వభూపాల వాహనంపై సీతారాముల వారు అధిరోహించి తిరుమాడ వీధుల్లో ఊరేగారు. తదుపరి సుగంధ పరిమళాల ద్రవ్యాలతో స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా విశేషాలంకరణలో ముస్తాబైన సీతారాముల వారు ఆలయ ప్రాంగణంలోని ఊంజల మండపంలో ఉయ్యాలను అధిరోహించి అన్నామాచార్య ప్రాజెక్టు వారు అన్న మయ్య సంకీర్తనలు ఆలపిస్తుండగా సాయంత్రం 6గంటలకు స్వామివార్లకు ఊంజలసేవ నిర్వహించారు. రాత్రి 7.00 గంటలకు విశేషాలంకరణలో ముస్తాబైన సీతారాములు బంగారు శేష వాహనాన్ని అధిరోహించి మాఢవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన బళ్లారి డ్రమ్ములు, జానపద, కోలాట కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మణికంఠ భట్టార్, తితిదే స్థానిక ఆలయాలు డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ ముని చెంగల్‌రాయులు, వేదపండితులు, అధికారులు, వాల్మీకి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై రాజీలేని పోరాటం


వాల్మీకిపురం, మార్చి 30 ప్రభాతవార్తః



స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో గురువారం బార్‌అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయవాద సంఘం ఎన్నికలను నిర్వహించారు. బార్ అసోసి యేషన్ అధ్యక్షులుగా ఆనంద్‌కుమార్, కార్యదర్శి రమణలు గెలుపొంది బాధ్యతలు స్వీకరించినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కరీముల్లా బేగ్ గురువారం తెలిపారు. ఉపాధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ మార్తయ్య, ఈసీ సభ్యులుగా రవి ప్రకాష్, విభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, రెడ్డెప్ప, రమణారెడ్డి ఎంపికైయ్యారని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అందరి న్యాయవాదులను సమన్వయం చేసు కుని న్యాయవాధుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక జూనియర్ సివిల్‌కోర్టు పరిధిలోని న్యాయవాదులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అధికారి ధనలక్ష్మీ

కలకడ, మార్చి 30 ప్రభాతవార్తః



మండలంలోని కదిరాయచెరువు గ్రామపంచాయతీ మర్రిపాడు క్రాస్ వద్ద బస్‌షెల్టర్ నందు బుధవారం అన్నమయ్య జిల్లా పంచాయతీ జిల్లా అధికారిని ధనలక్ష్మీ,ఎంపీడీఓ సీహెచ్ నారాయణ, కదిరాయచెరువు గ్రామ సర్పంచి లక్ష్మీ ప్రసన్న కమల్నాద్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈవేసవికాలంలో ప్రజలు బయట ప్రాంతాలకు వెళ్లి తిరిగి రావడం వలన ఎండ వేడిమిని భరించలేనంతగా ఎక్కువగా ఉందన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ వంతుబాధ్యతగా ఈచలివేంద్రంను ప్రారం భించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ మహాసభలను విజయవంతం చేయాలి

కలకడ,మార్చి 30 ప్రభాతవార్తః



మదనపల్లె పట్టణంలో ఏప్రిల్ 8వ తేదీ బీటీ కళాశాల గ్రౌండ్ నందు జరుగు రాజ్యాంగ రక్షణ రణభేరి మహాసభను జయప్రదం చేయాలని వీసీపి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాస్ నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. పాత్రికేయు లతో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షల కోట్లు పెట్టుబడితో నిర్మించుకుంటూ వచ్చిన 339 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం జరిగిందని దీంతో దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాడులుగా ఉన్న స్టీలు, పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, మైనింగ్, ఎయిర్‌పోర్టులు, బొగ్గు, టెలికాం, షిప్పింగ్, రవాణా ఎలక్ట్రికల్ ఇతర అనేక రకాల భారీ ప్రభుత్వ రంగ సంస్థలు దేశంలో కనుమరు గవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని ప్రతి ఒక్కరి ఖాతాలో వేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు వేయలేదు భారతీయులు విదేశాల్లో దాచుకున్న 20లక్షల కోట్ల నల్లధనాన్ని రూపాయి కూడా వెనక్కి తేలేకపోయారని వీరు విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుతోపాటు తెలంగాణ, కర్నాటక, తమిళ నాడు రాష్ట్రాల నుంచి బహుజన మేధావులు హాజరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాల ప్రజలు అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయలని కోరారు.

## వైద్యాధికారి పట్టా అందుకున్న దినేష్

కలకడ, మార్చి 30 ప్రభాతవార్తః




కలకడ పోలీసు హెడ్‌కానిస్టేబుల్ సునీల్ శశికుమార్ కుమారుడు దినేష్ వైద్య అధికారిగా పట్టా అందుకున్నారు. చిత్తూరులోని అపోలో వైద్య కళాశాలలో సోమ వారం స్నాతకోత్సవం వేడుకలో 2017-22 బ్యాచ్‌కు చెందిన దినేష్ అపోలో మెడికల్ కళాశాల వైస్‌ఛైర్మన్ ప్రీతారెడ్డి జ్యోతి చేతుల మీదుగా వైద్య అధికారి పట్టా అందుకున్నారు. గతంలోనే ఇతని సోదరి కె.దివ్య కూడా వైద్య అధికారినిగా పట్టా అందుకోవడం విశేషం, దినేష్ 10వ తరగతి వరకు జవహర్ నవోదయ విద్యాలయం, ఇంటర్మీడియట్ శ్రీచైతన్య కళాశాల, ఎంబీ బీఎస్ చిత్తూరు అపోలో వైద్య కళాశాలలో విద్యాభ్యాసం కొనసాగించారు. దినేష్ కలకడలో స్థానిక మీడియాతో మాట్లాడుతూ తాను వైద్య అధికారిగా పట్టా అందుకోవడంతో ప్రోత్సహించిన తల్లిదండ్రులు సునీల్‌ను అబినందించారు. తాను చిన్న పిల్లల వైద్యనిపుణుడిగా చేయాలనే ఆశయం ఉన్నట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

దువ్వూరు, మార్చి 30, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని రామాలయాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు భక్తాలు వైభవంగా నిర్వహించారు. దువ్వూరుకు సమీపంలోని పాత దువూవరులో వెలసిన శ్రీకోదండరామస్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ తరుపున శ్రీరాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. దువ్వూరులోని శ్రీసీతారాముల ఆలయంలో వారి కల్యాణం వైభవంగా జరిగింది. గుడిపాడులోని పాత, కొత్త రామాలయాల్లో, ఎక్కుపల్లె, భీమునిపాడు, అన్నపుసాత్రలపల్లెలో కూడా శ్రీరామ నవమి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చోట్ల భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు నిర్వహించారు.

## వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం

కడప వైద్యవిభాగం, మార్చి 30, ప్రభాతవార్త:



కడప నగరంలోని అక్కాయపల్లె పరిధిలో గల అభయాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహ కులు రామలింగారెడ్డి కమిటీ సభ్యులు వెంకట రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, శ్రీహరి, సుధాకర్‌రెడ్డి, ఆర్గనైజర్లు భక్తుల సమస్య లు లేకుండా సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. అన్నదానంలో 10వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

## శ్రీరామనవమి వేడుకల్లో అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మార్చి 30, ప్రభాతవార్త:




శ్రీరామ నవమి శుభ సందర్భంగా గురువారం తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు శ్రీరాముని ఆలయంలో జరి గిన సీతా రాముల కల్యాణోత్సవాన్ని తిల కించారు. కార్యక్రమంలో కడప పార్లమెం టు ఆర్గనైజర్ సెక్రటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, ముస్లింమైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, గాజులపల్లె రాఘవ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### - టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య


కడప వైద్యవిభాగం, మార్చి 30, ప్రభాతవార్త:



శ్రీరామనవమి రోజు గురువారం వికాస్ హరి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారామ కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు హాజ రైన కొండా సుబ్బయ్య రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటూ ఇప్పుడు మన రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన అరాచకాలకు అన్యాయాలకు దోపిడీలకు దౌర్జన్యాలకు తప్పుడు కేసులకు భూకబ్జాలకు ఇలా అనేక అక్రమాలతో విసిగి వేశారి ఈ పాలన వద్దని శ్రీరాముని పాలన కావాలని ప్రజలు సుఖ సంతోసాలతో ఉంటారని ప్రజలు సీఎంగా చంద్రబాబును చేయాలని రామున్ని వేడుకున్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో నవమి వేడుకలు

కడప వైద్యవిభాగం, మార్చి 30, ప్రభాతవార్త:



కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి, నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యాలయంలో అన్ని రకాల పండగలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర నేతలు సత్తార్, వెంకట రమణారెడ్డి, జోడు నాగరాజు, శ్రీనివాసులు, తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, కుళాయప్ప, శ్యామలాదేవి, కనతల ప్రసాద్, పొట్టిపాటి చంద్రశేఖర్‌ంరెడ్డి, అయ్యవారయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, సత్యం పాల్గొన్నారు.

## వేళాంగిణికి ఆర్టీసీ స్పెషల్‌బస్సు

మైదుకూరు మార్చి 30, ప్రభాతవార్త

వేలాంగిణి -నాగపట్నం - నాగూరు మీదుగా ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపనున్నట్లు మైదుకూరు ఆర్టిసి డి.యం. రామకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఏప్రిల్ 21వ తేదీ సాయంత్రం 7 గంటలకు మైదుకూరు నుండి కడపకు బయలుదేరి అక్కడి నుండి 8 గంటలకు బయలుదేరి వేళాంగిణి - నాగపట్నం - నాగూరు చేరుకుంటుందని తెలిపారు. మరుసటి రోజు ఉదయం నాగూర్‌లో బయలుదేరి ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఐదు గంటలకు మైదుకూరు చేరుకుంటుందని అన్నారు. వెళ్లవలసిన వారు ఈ అవకాశమును సద్వినియోగపరుచుకోవలసినదిగా కోరారు. ఇందుకు గాను మైదుకూరు నుండి రాను - పోను బస్సు చార్జీ 2,200ల రూపాయలుగా ప్రకటించారు.. కావున ఏదైనా సమాచారం కొరకు 9959225781 ను సంప్రదించవలసినదిగా కోరారు.

## శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణం

### గ్రామోత్సవంలో అలరించిన రామదండు



శ్రీకృష్ణ దేవరాయ నగర్‌లో కల్యాణోత్సవంలో పాల్గొన్న గాజుల కుటుంబ సభ్యులు.
స్వామివారికి కళ్యాణ వస్త్రాలు సమర్పిస్తున్న గాజుల హరికృష్ణ కుటుంబ సభ్యులు.

బద్వేలు అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ నగర్‌లో శ్రీరామ నవమి పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే ఆలయ పూజారి రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకంతో పాటు వివిధ రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో గాజుల నరసింహులు (బాబు), సతీమణి శ్రీదేవి, గాజుల మధుసూదన్, సతీమణి వాణి, గాజుల హరికృష్ణ, సతీమణి సుజాతతో పాటు పలువురు గాజుల కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు బసవి నారాయణమ్మ కుమారులు శ్రీనివాసులు, వెంకటేష్, రమేష్ కుటుంబ సభ్యులు భక్తాదులందరికీ అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం వెంబడి నంద్యాల ప్రసాద్ వారి రామదండు బృంధం పలువురిని ఆకట్టుకునే విధంగా చేపట్టారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల వెంకట రమణయ్య, వైస్ ఛైర్మెన్ ఆవులేటి స్రవంతితో పాటు కాలనీలోని ఆవుల నరసయ్య బ్రదర్స్ ఆవులేటి శేఖర్ రాయల్, ఆవుల నాగరాజ, బాబి, బసవి శ్రీనివాసులు, బసవి ఆదెయ్య, చిన్ని నాగరాజు, బసవి అశోక్, బత్తల సునీల్‌తో పాటు పలువురు ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

మైదుకూరు మార్చి 30, ప్రభాతవార్త



మైదుకూరు పట్టణ పరిధిలోని అన్ని దేవాలయాలల్లో గురువారం శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మైదుకూరు పట్టణంలోని పాతపాలెం వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద మరియు పార్వతి నగర్, నంద్యాల రోడ్డులోని మునిరామయ్య వారి కోదండ రామస్వామి ఆలయంలోనూ అమ్మవారిశాలలోనూ, శ్రీరామ్ నగర్ లోని శ్రీరాములు దేవాలయంలోనూ పాతూర్‌లో గల రామాలయంలోనూ శ్రీ సీతా రాముల కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైదుకూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం జరిపారు. అనంతరం స్వామివారికి ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి కళ్యాణానికి అశేషంగా భక్తులు హాజరయ్యారు.

## చల్లగిరి శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నవమి వేడుకలు

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 30ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం చల్లగిరి శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం దైవ దర్శనం చేసుకొని తర్వాత బండ ఎద్దుల పోటీని పి. నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవస్థానం తర్వాత అతి పురాతనమైన పవిత్ర పుణ్యక్షేత్రం చల్లగిరి గల కోదండరామస్వామి దేవాలయమన్నారు. గురువారం వేలాదిమంది భక్తులు స్వామిని దర్శించుకొని ఇక్కడ జరుగుతున్నటువంటి సాంస్కృతి కార్యక్రమాలను తిలకించడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్, మార్చి 30ప్రభాతవార్త:



పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రంజాన్ ఉపవాసదీక్ష ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని లక్ష్మీ థియేటర్ ఎదురుగా ఉన్న ఫాతిమా మసీదులో వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నమాజ్ ప్రార్థనలోనూ, ఇఫ్తార్ విందులోనూ ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయత సహృద్భావ పరస్పరర ధోరణికి నిదర్శనం ఇఫ్తార్ అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్లు ఫయాజ్‌బాషా, ఫయాజుర్ రెహమాన్, కొలిమిబాషా, అజ్మతుల్లా ఖాన్, కొత్తపల్లె ఇంతియాజ్, ఫైరోజ్, ఖలీం, రెహమాన్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

గాలివీడు మార్చి 30, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రామాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో పౌరోహితులు నాగఫణి కిషోర్ శర్మ, శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్రవంతిరెడ్డి, డీలర్ వెంకట రమణారెడ్డి, పార్వతి దంపతుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలను వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ ప్రారం భిం చారు. ఆలయానికి వచ్చిన వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

కురబలకోట, మార్చి 30 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలో శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహించారు. మండలంలోని పోరెడ్డివారిపల్లె, కమతంపల్లె, కురబలకోట, ముదివేడు గ్రామాల్లో రామస్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. పోరెడ్డివారిపల్లెలో పుష్పపల్లకిలో ఏర్పాటు చేసి ఊరేగించారు.

## పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

రామాపురం, మార్చి 30ప్రభాతవార్త:

పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రెడ్డిబాష సబ్‌పోస్ట్ మాస్టర్ జి. శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని రామా పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉప పోస్ట్ ఆఫీస్‌లను ఆయన గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురంలో సబ్ పోస్ట్ ఆఫీస్ లేకపోవడంతో ప్రజలు సేవలకు దూరంగా ఉన్నారన్నారు. మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ అందుబాటులో ఉంటుందన్నారు. కార్య క్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది గోపినాయక్, కృష్ణ నాయక్, ఆంజనేయులు, రియాజ్ అహ్మద్, సురేష్. నాగభూషణ్‌రెడ్డి, వెంకట రామరాజు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, సర్పంచ్ దంపతులు

మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గంలో గురువారం జరిగిన శ్రీరామనమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని అమ్మినేని వీధిలోని శ్రీకోదండ రామస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది. మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జోలిపాలెం భవాని ప్రసాద్ ఆధ్వర్యం లో ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, కౌన్సిలర్ గిరిజాసాయిశేఖర్‌రెడ్డి, కాలనీ వాసులు, కుమారపురంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకొన్నారు. కురవంక గ్రామ పంచాయితీ నందుగల రామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. కురవంకలోని అమ్ములు స్వగృహం నుంచి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, మాజీ సర్పంచ్ పార్వతమ్మ వారి కుమారుడు శశికుమార్, లావణ్యను మంగళ వాయిద్యాల నడుమ రామాలయ దేవాలయం వరకు సాంప్రదాయ బద్దంగా సీతారాముల కళ్యాణోత్సవానికి ఆహ్వానించారు. రామాలయంలో సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన శ్రీరామభజన మందిరంలో సీతారముల కళ్యాణోత్సవంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణ ఉత్సవంలో మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, వైఎస్ఆర్ టిఎఫ్‌జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మాజీ రైల్వే ఉద్యోగి రమణ, శ్రీనివాసులు, అమ్ములు, బాబు, సతీష్, నారాయణ, కురవంక కుమార్, మోహన్, చుక్కమ్మ, కుమార్, ఇమ్రాన్, సునీల్‌లతో పాటు స్థానిక పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు. వాల్మీకి సంఘం నాయకులు ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు అన్న దానం నిర్వహించారు. సిటిఎంలోని రామాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో సర్పంచ్ ఆనంద పార్థసారధి, ఎంపిపి రెడ్డమ్మ, వెలుగు చంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జైలుకు వెళ్ళడం ఖాయం : ఎమ్మెల్యే

మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :



యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే ముసుగులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.371కోట్లు కుంభకోణానికి పాల్పడ్డారని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. స్థానిక వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యవుతకు నైపుణ్యాభివృద్ధిని కల్పిస్తామన్న సాగు చూపి కోట్లాది రుపాయల ప్రజాధనాన్ని చంద్రబాబు తన జేబులో వేసుకొన్నారని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబునాయుడు వారిని అడ్డంపెట్టుకొని కోట్లాదిరుపాయలు నొక్కాడని నవాజ్‌బాషా అన్నారు. యువతకు ఉన్న అవకాశాలను కాలరాయడమే కాకుండా వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాడని, దీన్ని ప్రజలు, యువకులు గమనించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జి.షమీంఅస్లాం, మున్సిపాల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రామసముద్రం, మార్చి 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. అర్చకులు అనీల్‌స్వామి భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలతో అందంగా అలంకరించారు. పలు పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కరణాల వీధిలో వెలసిన పార్లపల్లి సూరి శ్రీరామనవమి ప్రత్యేకతపై భక్తులకు వివరించారు. సీతారాముల కళ్యాణంపై ప్రత్యేకంగా వివరించారు. మండలంలోని పలు దేవాలయాలు, తిరుమలరెడ్డిపల్లెలోని రామాంజనేయ స్వామి, చెంబకూరు కోదండరామస్వామి, జంగాలపల్లి రామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. జంగాలపల్లె గ్రామంలో రామాలయం నందు పుష్పపల్లకిపై ప్రత్యేకంగా ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

మదనపల్లెక్రైం, మార్చి 30 ప్రభాతవార్త:

తాళం వేసి ఉన్న ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ.1.50 లక్షలు విలువ చేసే బంగారు నగలు, వెండి సామాగ్రిని అపహకరించుకొని వెళ్ళారు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో ఈనెల 29న మద్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం మేరకు స్థానిక నీరుగట్టువారిపల్లెలోని కప్పలవారి వీధికి చెందిన నాగరాజు చేనేత కార్మికునిగా పనిచేస్తాడు.ఇతని భార్య మద్యాహ్నం ఇంటికి తాళం వేసుకొని పాఠశాలకు వెళ్ళిన పిల్లలకు భోజనం తీసుకెళ్లింది. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరపబడి బంగారు నగలు, వెండి సామాగ్రి అపహరించుకుని వెళ్ళారు. పిల్లలకు భోజనం పెట్టి తిరిగి వచ్చిన నాగరాజు భార్య ఇంటిలో చోరీ జరిగినట్లు భర్తకు సమాచారం ఇచ్చింది. ఆమె భర్త బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## నిమ్మనపల్లెలో శ్రీరామనవమి వేడుకలు

నిమ్మనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :



నిమ్మనపల్లెలోని శ్రీకోదండ రామస్వామి ఆలయాల్లో అర్చకులు గురువారం ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలతో అందంగా అలంకరించారు. పలు పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తవళం, నిమ్మనపల్లె, అగ్రహారం, బండమీదపల్లె, చౌకిళ్ళవారిపల్లె తదితర గ్రామాల్లోని శ్రీరామ నవమికి ప్రత్యేకంగా పూజలు చేసి పానకాలు, వడపప్పు భక్తులకు పంచి పెట్టారు. స్వామివారి సీతారాముల కళ్యాణంపై ప్రత్యేకంగా భక్తులకు వివరించారు. మండలంలోని పలు దేవాలయాలు, పలు గ్రామాలు, పురవీధుల గుండా పుష్పపల్లకిపై ప్రత్యేకంగా ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన కౌన్సిలర్ అరుణ


ప్రొద్దుటూరు మార్చి 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 40వార్డులో కౌన్సిలర్ రావుల కొల్లుఅరుణ వార్డ్ ఇంచార్జ్ రావులకొల్లు నాగేంద్ర ఆధ్వర్యంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు వడపప్పు పానకం అందజేశారు. ఈ సందర్భంగా రావులకొల్లు అరుణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేవికాలంలో వార్డు ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి సమీపించి ఎండ వేడి అధికంగా ఉండటంతో బాట సారులకు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రం ప్రారంభించామని వివరించారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

ములకల చెరువు, మార్చి 30, ప్రభాతవార్త:



ములకల చెరువు మండలం సోంపల్లె పంచాయతీ బిల్లూరువారిపల్లెలో కొలువైన గణపతి సాయి రామాలయంలో నవమి సందర్భంగా ఉదయం అభిషేకం అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏకపత్నీ వ్రతుడైన శ్రీరాముడు లోకానికంతటికీ ఆదర్శనీయుడు గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

## కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

జమ్మలమడుగు, మార్చి 30, ప్రభాతవార్త:



శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలను నిర్వహించారు పట్టణంలోని నేతాజీ నగర్‌లో ఉన్న ఆలయంలో గురువారం శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త అందే జగన్‌మోహన్ రెడ్డి దంపతులు శ్రీసీతారాముల వారి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. కల్యాణో త్సవంలో భాగంగా ప్రజల చేత సీతారాముల వారికి అక్షింతలు అందజేసి స్వామి వారి కృపకు పాత్రులయ్యేలా ఆశీర్వదించారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

## పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, మార్చి 30, ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా గురువారం జమ్మలమడుగు మున్సిపాలిటీలో గల బీసీ కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామిని జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి దర్శించుకొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలుచేసి భూపేష్‌కు తీర్థ ప్రసాదాలు అందించారు.

## విజయదుర్గా కాలనీలో నవమి వేడుకలు

కడప కార్పొరేషన్, మార్చి 30, ప్రభాతవార్త:



నగరంలోని విజయ దుర్గా కాలనీలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహిం చారు. గోవిందు నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు కమనీయంగా, రమణీ యంగా జరిగాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పానకం, వడపప్పు, తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం గోవిందు నాగరాజు మాట్లాడుతూ అన్నదమ్ముల మధ్య సంబంధాలు, గురుశిష్యుల అనురాగాలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, మర్యాదలు, ప్రజల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండి శ్రీరామచంద్రుడు రాజ్యాన్ని పరిపాలించారని వివరించారు. కార్యక్రమంలో సంగినాదం ఆంజనేయులు, జయరామిరెడ్డి, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సీఆర్ఐ సునీల్ జయంత్, ఇట్టే వేణు, పాలకొండ రాయుడు, రిటైర్డ్ ఎమ్మార్వో వేణుగోపాలస్వామి, రామమూర్తి, చంటయ్య పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల ఊరేగింపు

సిద్దవటం, మార్చి 30, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం భాకరాపేట కడప - చెన్నై రహదారి పక్కన వెలసిన సీతారాములను శ్రీరామ నవమి సందర్భంగా గురువారం రాత్రి సీతారాముల ఉత్సవ విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వాహకులు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

కడప కార్పొరేషన్, మార్చి 30, ప్రభాతవార్త:



వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, గిరిజన సంఘాల నేతలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ తీర్మానాన్ని వెనక్కి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కడపలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తూ నిరసన కార్యక్రమాలు నిరాహారదీక్షతో పాటు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కోశాధికారి డా॥ ఐ.శివానాయక్, రాష్ట్ర సలహాదారులు అర్జున్ నాయక్, జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి నాయక్, ప్రధాన కార్యదర్శి జగన్ నాయక్, యువజన అధ్యక్షులు కిరణ్‌కుమార్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు రవికుమార్, అంజినాయక్, రవి నాయక్, పవన్ నాయక్, రఘునాయక్, కృష్ణా నాయక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలు

బి.కొత్తకోట, మార్చి 30, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పోకనాటి వీధిలో కొలువైన కోదండ రామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం దివ్య ముహూర్తాన వేద పండితులచే అంగ రంగవైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. రాత్రి పుష్ప పల్లికిలో శ్రీరాముడు సీతా సమేతంగా బి.కొత్తకోట పురవీధుల్లో భజన, కోలాటాలు, గారడీ బొమ్మల మధ్య విహరించారు. శ్రీరాముని భక్తులు ప్రజల ఆధ్వర్యంలో రాత్రంతా ఊరేగింపు కొనసాగించారు. శ్రీఔరామ కల్యాణోత్సవానికి వచ్చిన భక్తు లందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీసీతారాములను భక్తులు దర్శించుకున్నారు. ఏకపత్నీ వ్రతుడైన శ్రీరాముడు లోకానికంతటికి ఆదర్శనీయుడని పుర ప్రజలు కొనియాడారు. ఆలయ కమిటీ మెంబర్లు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. కోదండరాముని ఊరేగింపు కనుల పండువగా జరిగింది.

## ప్రాణం తీసిన ఈత సరదా

కురబలకోట, మార్చి 30 ప్రభాతవార్త:



తోటి పిల్లలతో కలసి సరాదాగా ఈతకెళ్ళిన ఓ విద్యార్థి దుర్మరణం చెందిన సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది. కర్నాటక లోని ముళ్‌బాగల్‌కు చెందిన నారాయణస్వామి, శారదమ్మ దంపతుల కుమారుడు జయంత్ (13) అత్తగారిళ్ళు అయిన కురబలకోట మండలం కంటేవారిపల్లెకు వచ్చాడు. గురువారం మద్యాహ్నం కంటేవారిపల్లె సమీపంలోని తోటిపిల్లలతో కలసి జయంత్ రాయల్ చెరవులోకి ఈతకోసం వెళ్ళాడు. ఈత సరదాలో నీటి మునిగి జయంత్ మృతి చెందాడు. తోటి పిల్లలు సమాచారాన్ని గ్రామస్థులకు తెలిపడంతో పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం మేరకు విద్యార్థి మృతదేహాన్ని సాయంత్రం వెలికి తీశారు.

## ఎంబీబీఎస్ పట్టా అందుకున్న డాక్టర్ శృతి

మైదుకూరు మార్చి 30, ప్రభతవార్త



మైదుకూరు భాజపా నియోజకవర్గ కన్వీనర్ పారిశ్రామిక వేత్త మాచు నూరు సుబ్బరాయుడు కుమార్తె యం. శృతి నంద్యాల శాంతారాం వైద్య కళా శాలలో ఐదు సంవత్సరములు ఎంబి బిఎస్ పూర్తి చేసుకున్న సందర్భంగా కాలేజీ యాజమాన్యం ఆమెకు పట్టా అందచేశారు. ఈఎన్‌టి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శృతిని కళాశాల యాజమాన్యం సత్కరించి ఆమె తల్లిదండ్రుల సమక్షంలో మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ మా కుమార్తెకు ఐదు సంవత్సరములపాటు తోడుగా ఉంటు ఉన్నతమైన చదువును అందించిన కళాశాలకు ధన్యవాదాలు తెలిపారు. తరువాత సమాజం కోసం తన బాధ్యతలను సేవా దృక్పథంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలుపడం జరిగింది.

## విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

### - కడప డివిజన్ ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్, మార్చి 30, ప్రభాతవార్త:



చదువును మించిన ఆస్తి మరొకటి లేదని పిల్లలకు ఆస్తులు, ఎకరాలు ఇచ్చే దాని కంటే మంచి చదువు ఇచ్చేందుకు తల్లిదండ్రుల కృషి చేసి తమ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కడప డివిజన్ ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పవ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు నైతిక విలువలతో కూడిన మంచి విద్యను అందించాలని సూచించారు. విద్య విలువ తెలిసిన విద్యా వేత్త లెక్కల జోగిరామిరెడ్డి నిబద్ధత అకుంఠిత దీక్షతో 30 సంవత్సరాలుగా విద్యా సంస్థను నడుపుతూ నైతిక విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తున్నారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ప్రతిక్షణం ఏకాగ్రతతో ప్రణాళికా బద్ధంగా ఏ రోజుకారోజు జరిగిన పాటాలను అభ్యసిస్తేనే విజయం సాధించగలరన్నారు. 2021-22 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారాలను అందించారు. 2023 సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డి, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు

### - కన్నుల పండువగా శ్రీసీతారాముల కల్యాణం

రాయచోటి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా గురువారం రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారామ కల్యాణోత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలోనిశ్రీకోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు టి.సుబ్బారెడ్డి సానిపాయి రెడ్డయ్య, సుబ్బరామయ్య, పీరయ్య, కుప్పం రాజశేఖర్‌రెడ్డి, చింతకుంట వెంకట సుబ్బారెడ్డి, బండ్రెడ్డి ఓబుల్‌రెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు ఉభయదారులు, దాతలు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు దాత రేణుకా నందరెడ్డి కుటుంబ సభ్యుల దాతృత్తవంతో అభిషేకాలు నిర్వహించారు. కల్యాణదాతలు సూరపరాజు వెంకట రామరాజు కుటుంబ సభ్యులు మార్గాని శ్రీనివాసులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాండ్ మేళాలు వేద మంత్రాల మధ్య ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకెళ్లి శ్రీసీతారామ కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులకు దాతలు బిత్తిరాళ్ల బసమ్మ వెంకట రామిరెడ్డి, ఉష కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పట్టణంలోని కొత్తపేటలోని పట్టాభి రామాలయంలో స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్జీవో కాలనీలోని లక్ష్మీ గణపతి సీతా రాముల ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించి స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా చేపట్టారు. శిబ్యాల గ్రామం వైకుంఠ రాచపల్లెలోని రామాలయంలో సీతారాముల కల్యాణం అన్నదాన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.

## అమృతనగర్‌లో సీతారాముల కళ్యాణం

### చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

ప్రొద్దుటూరు మార్చి 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్‌లో వెలసిన శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు అమృత నగర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి స్వామివారి కళ్యాణాన్ని తనివి తీరా ఆస్వాదించి స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీ సీతారామాలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రొద్దు టూరు శ్రీకృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆయన సతీమణి చల్లా రామసుబ్బమ్మ ఆధ్వ ర్యంలో 1000 మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. 41వార్డులో వెంకటేశ్వర పేట హరిజనవాడలో సీతారాముల దేవా లయంలో జరిగిన శ్రీరామనవమి ఉత్స వాల సందర్భంగా అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయకమిటి సభ్యులు చల్లా రాజగోపాల్ ను ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థాన కమిటీ గౌరవ అధ్య క్షులు సుబ్బారావు, అధ్యక్షులు ఎయం శేషాద్రి, కోశాధికారి డాక్టర్ ఎం వి శ్రీని వాసులు , సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి , బిసి సంఘం నాయకులు చల్లా రవిశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలు అందించిన ఎమ్మెల్యే రాచమల్లు


ప్రొద్దుటూరు మార్చి 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా పలు సీతారాముల దేవాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు అందించారు. ముందుగా ఎమ్మెల్యే రాచమల్లు సార్వకట్ట వీధిలోని మోడం సందీప్ నివాసం నుండి సంప్రదాయబద్ధంగా ముత్యాల తలంబ్రాలను పట్టు వస్త్రాలను తలపై పెట్టుకుని భాజా భద్రతలతో భక్తుల కోలాహలంతో కోనేటి కాలువ వీధిలో వెలసిన సీతారాముల దేవాలయానికి చేరుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు అనంతరం కన్నుల పండుగ నిర్వహించిన సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. హోమస్ పేట చౌడేశ్వరి నగర్‌లో వెలసిన రాముల దేవాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ గరిసపాటి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణం మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం మండి మార్కెట్లో, దొరసాని పల్లెలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమేంపల్లి లక్ష్మీదేవి నాగరాజు తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా ధనలక్ష్మి రాయపరెడ్డి పార్వతి, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మీయుడికి సాయినాథ్‌శర్మ ఆపన్న హస్తం

కమలాపురం, మార్చి 30, ప్రభాతవార్త:



కంటి చూపు కోల్పోయి కష్టాల్లో కొట్టు మిట్టాడుతున్న ఆత్మీయుడికి తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ గురువారం ఆర్థిక సహాయం అందించారు. కమలాపురం మండలం ఈడిగపల్లె గ్రామానికి చెందిన చంద్ర అనే వ్యక్తి గత కొంత కాలంగా కంటిలో నరాల బలహీనత కారణంగా కంటి చూపు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న సాయినాథ్‌శర్మ వెంటనే స్పందించి చంద్ర ఇంటికి వెళ్లి బాదితుడిని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించి అధైర్యపడొద్దని తాను అన్ని విధాలా సహాయం చేస్తానని చంద్ర కుమారుడి విద్యాభ్యాసానికి సైతం తాను ఆర్థిక సాయం చేస్తానని పూర్తి హామీ ఇవ్వడంతో కంటి చూపు కోల్పోయిన చంద్ర మనసులో ఆనందం పొంగి పొర్లింది. కాగా కంటి చూపు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న చంద్ర కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచి ధైర్యం నింపిన సాయినాథ్‌శర్మను గ్రామస్థులు ప్రశంసించారు.

## పసుపుల వెంకటమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త



పసుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవిలో తాగునీటి దప్పిక దృష్ట్యా ఆటోలో త్రాగు నీటిని వివిధ కూడళ్ళలో అందజేస్తున్నారు. ఫౌండర్ అండ్ చైర్మన్ పసుపుల సుబ్బరాయుడు మాట్లాడుతూ మా ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మా తల్లి చేతుల మీదుగా ఆటో చలివేంద్రం శుభప్రారంభం చేయడం ఆనందంగా ఉందని, తల్లికి మించిన దైవం లేదు ఈరోజు శ్రీరామనవమి పండుగ సంద ర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ నేను దేవుడిలా భావించే జెడి లక్ష్మీ నారాయణకి అడ్వాన్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ రెండు రోజులు ముందుగానే రోడ్డుపైన తిరిగే ప్రజలు ఎండ వేడికి నీటి కొరకు చాలా ఇబ్బంది పడుతున్నారని మా ట్రస్ట్ ఆటో ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేసి వారి దాహం తీర్చడం జరుగుతున్నదన్నారు. రోజు కూడా కొత్తమార్కెట్, పాత బస్టాండు, శివాలయం సర్కిల్, మైదుకూరు రోడ్డు, గాంధీ రోడ్డు మీదుగా మా ఆటో చలివేంద్రం ద్వారా ప్రజల దాహం తీర్చబడు నన్నారు.

## 5న చలో ఢిల్లీ

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త



సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు పేద ప్రజల పక్షాన పని చేయకుండా కార్మిక చట్టాలన్నీ రద్దుచేసి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని మున్సిపల్ కార్మికు లను పర్మినెంట్ చేయాలని 26 వేల రూపాయల వేతనాలు ఇవ్వాలని, ఆశా వర్కర్లకు కేవలం 6500 వేతనాలు ఇస్తున్నారని, వారికి సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారము 26 వేల రూ వేతనాలు ఇవ్వాలని, అంగన్వాడీ కార్మికులకు 26 వేల రూపాయలు ఇచ్చి పర్మినెంట్ చేయాలని, రైతులను ఆదుకోవాలని, రైతు ఆత్మహత్యలను నివారించాలని, కార్మిక కర్షక మైత్రి ఏప్రిల్ 5న ఢిల్లీలో పెద్ద ఎత్తున జరగబోతోందని,అంబానీ ఆదానీలకు ఊడిగలు చేస్తున్నారని అన్నారు. పై సమస్యల కొరకు ప్రొద్దుటూరు నుంచి మూడో తారీకున వీర సైనికులు ఢిల్లీకి బయలుదేరి ఐదో తారీఖున ఆందోళనలో పాల్గొంటారన్నారు. సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు కళ్యాణ ఎస్ఎఫ్ఐ నాయకులు నర సింహ పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చడం గొప్ప కార్యక్రమం

### - టుటౌన్ సీఐ ఇబ్రహీం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 30, ప్రభాతవార్త:





ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు వాసవి సర్కిల్‌లో కీర్తన సేవా సమితి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన టుటౌన్ సీఐ ఇబ్రహీం మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు బస్టాండు సమీపంలో మంచి కార్యక్రమం చేపట్టారని సమితి సభ్యులను అభినందించారు. ఇలాంటి మరెన్నో చేయాలని మా పోలీసు శాఖ నుంచి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కీర్తన సేవా సమితి అధ్యక్షులు రాజు, శ్రీకాంత్ (ఏఎస్ మొబైల్స్) సమితి సభ్యులు నరసింహ, బాబు, అన్వర్ (ల్యాబ్), అన్వర్ (గోల్డ్), సురేష్, ఆటో యూనియన్ సభ్యులు గురు, పాములేటి, ఎల్లయ్య, సునీల్ పాల్గొన్నారు.

## శ్రీకోదండ రామస్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు

జమ్మలమడుగు, మార్చి 30, ప్రభాతవార్త:



దాల్మియా సిమెంటు ఫ్యాక్టరీలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సీతా రాముల కల్యాణం శ్రీ అవదేష్ పండితుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలు ఉగాది నుంచి శ్రీరామ నవమి వరకు రోజు ఉదయం, సాయంత్రం అభిషేకం, అలంకరణ, అంకురార్పణ, హోమాలు విశేష పూజలు చేయడం జరిగింది. 108 కళశాలతో స్వాముల వారికి అభిషేకం, చివరి రోజు ధ్వజారోహణం చేయడం జరిగింది. గురువారం సీతారాముల కల్యాణం ప్లాంట్ యూనిట్ హెడ్ ఎమతి, కుంజితా శ్రీ ముఖేష్ కుమార్, సింహా, నేతాజీరావు దంపతులు, దాల్మియా ఉద్యో గులు, కార్మికులు, సమీప గ్రామస్తులు, భక్తులు పాల్గొని సీతా రామ కల్యాణం తిలకించారు. ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు దాల్మియా ఫ్యాక్టరీ దాల్మియా కాలనీలో ఊరేగింపు జరిగింది. కార్యక్రమం సాంబ శివరాజు చేతుల మీదుగా జరిగింది.

## దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు చేయాలి : సీఐటీయూ

జమ్మలమడుగు, మార్చి 30, ప్రభాతవార్త:



సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాడిపత్రి రోడ్డు మార్గంలో వంతెన వద్ద అలాగే మోరగుడి, దొమ్మర నంద్యాల మార్గం మధ్యలో రోడ్డంతా ధ్వంసం అయిందని సీఐటీయూ పట్టణ కమిటీ నాయకులు విజయ్, ఆటోస్టాండ్ అధ్యక్షుడు నరేంద్రలు తెలిపారు. నిత్యం ఈ మార్గంలో ఆటోలు, బైకులు అనేక పెద్ద పెద్ద వాహనాలు వందల సంఖ్యలో తిరుగుతూండడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాత్రి సమయంలో ఏమాత్రం బైకులు, ఆటోలు, బస్సులు, లారీలు ఆదమరిచినా కాలువలో పడే ప్రమాదం ఉందన్నారు. నిత్యం జమ్మలమడుగుకు వస్తూ ఉంటారని ఏదొక సందర్భంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్, సీఐటీయూ నాయకులు దేవిడ్, రాజు, రఘు, నాయుడు, దివాకర్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

ప్రొద్దుటూరు మార్చి 30, ప్రభాతవార్త



రంజాన్ పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా ఆంధ్ర ప్రదేశ్ మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ప్రముఖ లాయర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు చేతుల మీదుగా స్థానిక మున్సిపల్ పాఠశాల ఆవరణలో గురువారం దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షాకీర్ హుస్సేన్, అల్తాఫ్, మహమ్మద్ భాష, వెంకటసుబ్బయ్య, పవన్, భద్రుడు, హనుమంతు ఖాజా దివ్యాంగులు పాల్గొన్నారు.

## దుంగలు స్వాధీనం...వ్యక్తిపై కేసు నమోదు

జమ్మలమడుగు, మార్చి 30, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జమ్మలమడుగు డీఎస్పీ సూచనలతో గురువారం మధ్యాహ్నం ముద్దనూరు మెయిన్ రోడ్డు, తిమ్మాపురం వద్ద గలగ్రామ సచివాలయం వద్ద వాహనాలు ఇన్‌స్పెక్టర్ పి.నరేష్ తనిఖీ చేస్తుండగా మైదుకూరు మండలం సోమయాజులపల్లె గ్రామానికి చెందిన ఎస్.నాగార్జున అనే వ్యక్తి అక్రమంగా 11 ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తుండగా అతన్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. దుంగలతో పాటు కారును, 2 గొడ్డెళ్లను, 2 పట్టుడు రాళ్ల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణమహోత్సవం

**పోరుమామిళ్ళ రూరల్, మార్చి 30(ప్రభాతవార్త):**



శ్రీ రామనవమి పండుగ సందర్భంగా పోరుమామిళ్ళ మండలంలోని చల్లగిరి గెలలో ఉన్న రామాలయంలో సీతారాముల కళ్యాణమహోత్సవం కన్నుల పండుగగా గురువారం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి వీక్షించుటకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. బద్వేల్, గోపవరం, సీతారామపురం, పోరుమామిళ్ళ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు విరివిగా పాల్గొన్నారు. అలాగే ఇక్కడ వచ్చినటువంటి భక్తులకు ఉచిత భోజన సదుపాయాన్ని చెన్నారెడ్డిపేట సర్పంచ్ రఘునాథరెడ్డి కాంట్రాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, నరేంద్రసుధాకర్ రెడ్డి తదితరులు ఏర్పాటు చేశారు. పోరుమామిళ్ళ సిఐ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఎస్ఐ హరిప్రసాద్, ఏఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి కళ్యాణం

– సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**రామాపురం, మార్చి 30(ప్రభాతవార్త):**



వైభవంగా రాములోని కళ్యాణం సకల శుభములకు సోపానమని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని శుద్ధమల్ల పంచాయతీ ఎమ్మెల్యే స్వగ్రామమైన ఎర్రంరెడ్డిగారిపల్లెలోని రామాలయంలో బండపల్లె, హసనాపురం, చిట్లూరు గ్రామాల సరిహద్దులోని ఆలయం నందు అభయస్థా ఆంజనేయస్వామి ఆలయ ఛైర్మెన్ సి.వి. సుబ్బారెడ్డి, రోటరీ క్లబ్ డాక్టర్ కె.వి.ఎస్. నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సీతాముల కళ్యాణ మహోత్సవంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, వైస్ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, వైఎస్సార్ సిపి ప్రధాన కార్యదర్శి ధరా మ్రెడ్డి, సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడువు తీరిన శీతల పానీయాలు... జోరుగా అమ్మకాలు

### నియంత్రణపై దృష్టిసారించని అధికారులు

**చిట్వేలి, మార్చి 30 ప్రభాతవార్త**

మండుతున్న ఎండల ప్రభావంతో చిన్నా పెద్ద తేడా లేకుండా దాహార్తిని తీర్చుకొని ఉపశమనం పొందేందుకై శీతలపానీయాలు సేవించడం అందరికి అలవాటే. ఇదే అధునుగా చిట్వేలి గ్రామ పరిధిలో సమయం గడిచిన శీతలపానీయాలను కొందరు వర్తకులు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. భారత ఆహార భద్రత నియమం ప్రకారం శీతలపానీయాలు తయారీలో నియమ నిబంధనలను పాటించాల్సినప్పటికి అనేక కొత్త రకాల బ్రాండ్ల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం రకరకాల ఉత్పత్తులను తయారు చేస్తూ నచ్చిన ధరలను, పేర్లను నిర్ణయించి వ్యాపారం కొనసాగిస్తున్నారు. కాగా వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వల్లే ఈ తప్పు జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. గడువు తేదీని గుర్తించడం కేవలం విద్యావంతులకు అవగాహన ఉన్న వారికి మాత్రమే వీలు పడుతుంది తప్ప అక్షర జ్ఞానం లేని ఎక్కువ మంది ప్రజలకు వాటి గురించి వినడమే తప్ప తెలుసుకోవడం తెలియదు. ఇవి తెలియక సేవించినవారికి అనారోగ్య సమస్యలు తప్పవని వైద్యులు తమ వాధనను వినిపిస్తున్నారు. ప్రస్తుత వేసవి సీజన్‌లో అత్యంత శీతలపానీయాలు అమ్మకం జరిగే అవకాశం ఉన్నందువల్ల అధికారులు అప్రమత్తమై సదరు డీలర్ల స్టాకు పాయింట్లను వ్యాపార సముదాయాలను పర్యవేక్షించి అనర్థాలను అరికట్టాలని చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.

## అన్నదాన ప్రసాదంను ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్‌పి చైర్మన్

**ఒంటిమిట్ట మార్చి 30 ప్రభాతవార్త:**



కోదండరాముని బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ కాంట్రాక్టర్,సిద్దవటం మార్కెట్ కమిటి చైర్మన్‌ముమ్మడి శ్రీధర్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి,జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడంత సంతోషం అన్నరు. కోదండరాముని దర్శనానికి వచ్చే భక్తులు ఇది ఎంతో ఉపయోగపడుతుందాన్నరు. కార్యక్రమంలో పెన్నసిమెంట్ ఆదినేత వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మి నారాయణరెడ్డి, ఓబుల్‌రెడ్డి,విద్యా కమిటి చైర్మన్ షేక్‌ఆజంతుల్లా పాల్గొన్నారు.

## కోదండరాముని దయతోనే అన్నదాన కార్యక్రమం

### రాజంపేట యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి

**ఒంటిమిట్టమార్చి30ప్రబాతవార్త:**



ఒంటిమిట్ట కోదండరాముని ఆశ్సీసులతోనే అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రాజంపేట యువ నాయకుడు మేడావిజయశేఖర్‌రెడ్డి (పెద్దబాబు) తెలిపారు. స్థానికకోదండరాముని బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరామనవమి నాడు ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదండరాముని బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఎర్పటు చేసినట్లు తెలిపారు. శ్రీరామనవమి రోజు, స్వామి వారి కల్యాణ రోజున,రదోత్సవం రోజు, పుష్పయాగం రోజు అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు ఆదికంగా వుంటే మిగిలిన రోజులు కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహింస్తామన్నారు. కోదండరాముని దయతోనే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంత మంది వచ్చినా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోదండరాముని భక్తులు సంజీవరాయుడు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## వేంపల్లెలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**వేంపల్లె, మార్చి 30, ప్రభాతవార్త :**



శ్రీరామనవమి పండుగ వేడుకలను గురువారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడ పరోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద శ్రీసాయిరజిత గ్యాస్ ఏజన్సీస్ తరపున ప్రజలకు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు ఒక యుగ పురుషుడు అని, ఆయనను అందరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## పెద్దరంగాపురంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**పులివెందుల, మార్చి 30, ప్రభాతవార్త :**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురంలో గురువారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని వేడుకలను గ్రామంలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతారామలక్ష్మణ సమేత హనుమంతుని మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని ఆలయ పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణానికి గ్రామస్థులు, మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ పొలిమేరల్లో పట్టణంలోని గోవింద రాజా టెక్స్‌టైల్స్ జీఎం శివకుమార్, సుబ్రహ్మణ్యంలు ముఖ్య అతిథులుగా విచ్చేసి గ్రామస్థులతో కలిసి కుందేలుపార్వేట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుందేలును పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఇందులో ఒక కుందేలును ఎవరూ పట్టుకోలేకపోయారు. తరువాత మూడు కుందేళ్లను అడవిలోకి గ్రామస్థులు వదిలిపెట్టారు. అనంతరం సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సీతారాముల కళ్యాణం

**నందలూరు, మార్చి 30 ప్రభాతవార్త**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని ఎగువ కుమ్మరపల్లెలో మాజీ జడ్‌పిటిసి ఎల్లటూరు శివరామరాజు, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కమణీయంగా రమణీయంగా నిర్వహించారు. యాదగిరిరాజు విజయలక్ష్మి దంపతులు సురేష్‌రాజు, ఆశా దంపతుల ఉభయదారుల ఆధ్వర్యంలో కళ్యాణవేదికను పూలతో సుందరంగా అలంకరించి సీతారామ లక్ష్మణ, హనుమంత ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి కళ్యాణతంతును కమణీయంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు జారవిడిచారు. కళ్యాణ అనంతరం కళ్యాణ విందును భారీఎత్తున ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఆర్‌టిసి రీజనల్ ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, టిడిపి నాయకులు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రాష్ట్ర బిసి నాయకులు శ్రీధర్‌బాబుయాదవ్, తాటి సుబ్బరాయుడు, చామంచి పెంచలయ్య, వెంకటయ్య, సర్పంచ్ మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

**వేంపల్లె, మార్చి 30, ప్రభాతవార్త :**




మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సామాజిక బాధ్యతగా తీసుకుంటేనే మొక్కల సంరక్షణ సాధ్యమవుతుందని ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్9 అధికారిణి డాక్టర్ ఎ.దీప్తి పేర్కొన్నారు. వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామ పంచాయతీలోని మారుతినగర్‌లో గురువారం ఉచిత మెడికల్ క్యాంపుతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందజేశామన్నారు.మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ లావణ్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో పూజలు నిర్వహించిన మున్సిపల్ ఇన్‌ఛార్జి

**పులివెందుల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**



పులివెందులలోని శిల్పారామంలో గురువారం నూతనంగా మంజూరైన టూ సీటర్ ఫెడల్ స్వాన్ బోట్, సింగిల్ సీటర్ వాటర్ సైకిళ్లకు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, పరిపాలనాధికారి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సాయంత్రం సందర్శకులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. కడపకు చెందిన హైకోర్టు అడ్వకేట్ రవీంద్రనాథశర్మ ఆర్థిక సౌజన్యంతో ఎస్ఎస్ఎల్ డ్యాన్స్ స్టూడియోస్ చిన్నారులచే మాస్టర్ సింహ ఆధ్వర్యంలో సినీ, జానపద గీతాలకు పిల్లలు నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సింహ, రవీంద్రనాథశర్మ, హైకోర్టు అడ్వకేట్ రవీంద్రనాథ్‌శర్మ, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరామ స్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**బద్వేలు అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త :**



పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలసి వున్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన్ రావు, సెక్రటరి గుబ్బా వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, జాయింట్ సెక్రటరి బచ్చు నాగేశ్వరరావు, కోశాధికారి కొండపల్లి సాయి కుమార్, గౌరవ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సలహాదారులు నూకల రెడ్డెయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదారులుగా యల్లనూరు వెంకటరమణ, సతీమణి హేమమాలిని, ఎలగంటి వెంకట సుబ్బయ్య, సతీమణి వెంగమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పట్టణంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామివారి కల్యాణ మహోత్సవంలో విశేష సంఖ్యలో భక్తాదులు తరలిరావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి చంద్రపాణి, మదళ్ళపల్లె సత్యం, సతీష్, మాకం మధుబాబు, బ్రహ్మదండు వెంకట సుబ్బయ్య, గొంట్లా శ్రీనివాసులు, చాటకొండు సుబ్బారావు, సగళా నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, వాసవీ క్లబ్ అధ్యక్షులు చిందుకూరి శివ కుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు తులసి రాధికతో పాటు యువజన సంఘం, మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత, వందవాశి ధనమ్మ, గొంట్లా కుమారి, దొంతంశెట్టి శిరీష, మెంటా లక్ష్మీనారాయణమ్మతో పాటు ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లతతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 30 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లెలో శ్రీకోదండ రామస్వామి దేవాలయం నందు గురువారం ఘనంగ శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు ఆలయంలో అలంకరణ చేసిన సీతారాముల విగ్రహాలకు చక్కటి పూజా కార్యక్రమాలను నిర్వహించి వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీఎత్తున భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకొన్నారు. ఈ కార్యక్రమాలు దాదాపు 9 రోజులు జరుగుతాయని, నిత్యం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, రాత్రి సమయాల్లో స్వామివారి గ్రామోత్సవం ఉంటుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా దేవాలయాన్ని అత్యంత వైభవోపేతంగా భారీ ఖర్చుతో విద్యుద్దీపాలంకరణను నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఓబనపల్లెలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీరామనవమి వైభవోపేతంగా నిర్వహిస్తారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**చిట్వేలి, మార్చి 30 ప్రభాతవార్త**



శ్రీరామనవమి సందర్భంగా చిట్వేలి మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం శ్రీరాములవారి నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయాలను దీపికాంతులతో ముస్తాబు చేశారు. వేకువజాము నుంచే దేవాలయాలకు వెళ్లి సీతారాముల స్వాములను భక్తులు దర్శించుకున్నారు. పానక, వడపప్పులను ప్రసాదాలుగా ఆలయ పెద్దలు భక్తులకు అందించారు. కొన్నిచోట్ల సీతారాముల ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలతో అలంకరించి కళ్యాణాన్ని కమణీయం రమణీయంగా జరిపించారు. భక్తులు వీక్షించి ఆనంద పరవసులయ్యారు. ఈ క్రమంలో చిట్వేలి గ్రామ సింగనమల వీధిలోను, అమ్మవారిశాల నందు ఉదయం ప్రత్యేక పూజలు, తదుపరి కళ్యాణాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ వీధిలోని ఆంజనేయస్వామి గుడి నుంచి సీతారాముల వారి చిత్రపటాన్ని చిట్వేలి గ్రామ పురవీదుల్లో మంగళవాయిద్యాలతో రామనామ జపంతో ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ పెద్దలు, భక్తులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**వీరబల్లి, మార్చి 30(ప్రభాతవార్త):**



మండలంలో స్థానిక సాయిబాబా గుడిలో గురువారం ఎంతో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైసిపి నాయకులు మాజీ ఎంపిపి గాలివీటి భాస్కర్‌రెడ్డి సోదరుడు గాలివీటి మురళీమోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి కళ్యాణోత్సవాన్ని తన సొంత ఖర్చు లతో నిర్వహించారు. హాజరైన ప్రజలకు, భక్తులకు ప్రసాదాలు, అన్నదానం చేశా రు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు హాజరై సీతారాముల కళాణోత్సవాన్ని కన్నులారా వీక్షించారు.కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు కుళాయిరెడ్డి, సుండుపల్లి ఆరంరెడ్డి, ఆలయ కమిటీ

## మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

**నందలూరు, మార్చి 30 ప్రభాతవార్త**



నందలూరు పోలీసుస్టేషన్ ఎదురుగా మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మంచినీటి చలివేంద్రాన్ని గురువారం మన్నూరు సిఐ పుల్లయ్య, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ జంబు సూర్యనారాయణలు ప్రారంభించారు. శ్రీరామనవమి సందర్భంగా తొలిరోజు ప్రజలకు బెల్లం పానకాన్ని సిఐ పుల్లయ్య, సర్పంచ్ జంబు సూర్యనారాయణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి పోలీసుస్టేషన్ సమీపంలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శంకర్‌నాయక్, హెడ్‌కానిస్టేబుల్ రహీమ్, పోలీసులు దర్బార్‌బాషా, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలిక కనపడడం లేదని ఫిర్యాదు

**నందలూరు, మార్చి 30 ప్రభాతవార్త**

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని ఇసుకపల్లె హరిజనవాడకు చెందిన మాడపూరి స్నేహశ్రీ(17) అను ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని బుధవారం చివరి పరీక్ష రాసేందుకు రాజంపేటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని వారి చిన్నాన్న ఎం.శ్రీరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు. స్నేహశ్రీ తల్లిదండ్రులు కువైట్‌లో ఉన్నట్లు సమాచారం.

## విజిలెన్స్ ఎస్పీ ఎస్.వి.మాధవ రెడ్డికి ఘన సత్కారం

**బద్వేలు అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త :**



గుంటూరు విజిలెన్స్ ఎస్పీ ఎస్.వి.మాధవ రెడ్డి బద్వేలుకు వచ్చిన సందర్భంగా గురువారం శ్రీకృష్ణ టెక్స్‌టోరియం యజమాని తులసి వెంకట శివ నారాయణ, నిమ్మకాయల శ్రీరాములు రెడ్డి, సూరా వీరారెడ్డితో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలలతో సత్కరించి, స్వీట్ తినిపించి వారికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తులసి వెంకట శివ నారాయణ, నిమ్మకాయల శ్రీరాములు రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఎంతో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ఐపిఎస్‌గా పదోన్నతి పొందడం ఎంతో సంతోషకరమన్నారు. ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని, ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ ఎస్.వి.రమణారెడ్డి, సతీమణి విజయలక్ష్మి తో పాటు వి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా శ్రీరామనవమి ఉత్సవాలు

**కేవి.పల్లె, మార్చి 30 ప్రభాతవార్త:**



మండలంలో వాడవాడలా శ్రీరామ నవమి ఉత్సవాలను వేడుకగా జరుపుకున్నారు. మండలంలోని ఎం.వి.పల్లె, పంచాయతీ శ్రీనాధపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గర్నిమిట్ట కుమార్ స్వామి ఉత్సవమూర్తులకు అంగరంగ వైభవంగా మంగళవాయిద్యాలతో గోవింద నామస్మరణలతో కళ్యాణాన్ని జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పురవీధులలో శ్రీసీతా రామాలయం ఉత్సవ విగ్రహాలకు నగరోత్సవం నిర్వహించారు.

## శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో శ్రీరాముని కళ్యాణ వేడుకలు

**బద్వేలు రూరల్, మార్చి 30 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో వెలసి వున్న పంచముఖ ఆంజనేయ స్వామికి వేకువజాము నుండే పంచామృతాభిషేకం నిర్వహించి, శ్రీరాముని కళ్యాణ ఉత్సవానికి అమ్మవారి సన్నిధిలో ఏర్పాట్లను శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఉద్దేశించి శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ వాల్మీకి రామాయణంలో రాముల స్వామి సర్వోన్నత ఆదర్శాలకు నిలువెత్తు రూపం అని, శ్రీ రామచంద్రులు ఉన్నంత వరకూ శ్రీరాముని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరం నడిచే విధంగా నమ్ముకున్న ధర్మం, గుణ గణాలను బట్టి దేవుని అవతారం అని, శ్రీ మహా విష్ణువు ఏడవ అవతారంగా శ్రీరాముని ప్రసిద్ధి గావించారని, శ్రీరాముని యొక్క వ్యక్తిత్వాన్ని ప్రతి ఒక్కరం అలవరుచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. శ్రీరామ నవమికి ఆలయాన్ని ముస్తాబు చేయడం జరిగిందని, శ్రీరాముడు జన్మించిన నాటిని శ్రీరామ నవమిగా పేర్కొంటామన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కడప ఎన్జీవో హోం రవి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి తనయుడు గోవింద స్వామితో పాటు, డా॥ బాలా గౌడ్, రాజా నాయుడు, ప్రవీణ్ గౌడ్, సురేంద్ర నాయుడు, సాయి వసుధ ట్రస్ట్ మేనేజర్ ఆరీఫ్ బాష, భాస్కర్ రెడ్డి, బీరం వెంకట రెడ్డి, సత్యమూర్తి, రామసుబ్బారావు, నిమ్మకాల రామచంద్రా రెడ్డి, లక్ష్మీదేవి, స్థానిక భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

**అట్లూరు, మార్చి 30 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బీ బిసాహెబ్ పేట గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని గురువారం ఆలయ కమిటీ సభ్యులు కంభం శివారెడ్డి, సుబ్బారెడ్డితో పాటు పలువురు గ్రామస్తుల ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం మాడ వీధులలో స్వామివారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి నీరు వారు పోసి కాయా కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల చెన్నారెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, శంకర్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కొంగలవీడులో శ్రీరామ నవమి వేడుకలు :

బద్వేలు మండల పరిధిలోని కొంగలవీడు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పలువురు గ్రామస్తులు కల్యాణోత్సవంలో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం మాడ వీధులలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవం వెంబడి పలువురు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## బండ్రాళ్లవీధిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త**



అంతా రామమయం.. పల్లె లేదు.. పట్టణంలేదు... కాలనీ లేదు... మారుమూల గ్రామం లేదు. అన్నింటా శ్రీరామనవమి వేడుకలతో అధ్యాత్మిక భక్తిభావం వెల్లివిరిసి శ్రీరామనవమి సందడి కనిపించింది. రామాలయం లేని ఊరు ఉండదన్నట్లుగా ప్రతి ఊరిలోను రామాలయాల్లో పండుగ వాతావరణం కనిపించింది. గురువారం శ్రీరామనవమి పురస్కరించుకొని భక్తిప్రవర్తులతో పూజలు నిర్వహించారు. రాజంపేట పట్టణంలో బండ్రాళ్లవీధి, నూనెవారిపల్లె రోడ్డులోని రామాలయాల్లో మొదటిరోజే సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. బండ్రాళ్లవీధిలో 9 రోజులుగా శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. శ్రీరామనవమి రోజు కళ్యాణం నిర్వహించడం ఈ ఆలయంలో ఆనవాయితిగా వస్తోంది. ఈ మేరకు అర్చకులు కృష్ణస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆదర్శ దంపతులకు కళ్యాణాన్ని నిర్వహించారు. జైశ్రీరామ్.. నామస్మరణ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని మన్నూరు, కూచివారిపల్లె, గడ్డివీధి, మిట్టమీదపల్లె, వరదయ్యగారిపల్లె గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు జరిగాయి.

## ఘనంగా శ్రీసీతారాముల కల్యాణం

**కడప వైద్యవిభాగం, మార్చి 30, ప్రభాతవార్త:**



కడప నగరంలో రామాంజనేయపురంలోని శ్రీ సీతారామాంజనేయ లక్ష్మణ భరత శత్రఙ్ఞ ఆలయంలో గురువారం శ్రీరామ వవమి సందర్భంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన పట్టాభిరాముని కల్యాణం ఘనంగా జరిగింది. గురువారం ఉదయం అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం స్వామి వారికి నూతన వస్త్రాలంకరణ, తులసీ దళ పుష్పాలతో అర్చన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, 12 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కె.వి.నాగరాజు ఆధ్వర్యంలో ఆయనతో పాటు ఎ.శ్రీనివాసులు, నరేంద్రకుమార్, గోపి, గోపాల్‌లు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 2016లో విగ్రహ ప్రతిష్ట గావించామని ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికులందరం కలిసి 8వ వార్షికోత్సవం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ విగ్రహాలను సుందరామయ్య దానం చేశారని సేవకురాలు వరలక్ష్మి సహకరించారన్నారు. రాబోయే రోజుల్లో కుబేరుడు. దక్షిణామూర్తి విగ్రహాలు నెలకొల్పుతామని తెలిపారు. ఆలయం దినదినాభివృద్ధి జరుగుతున్నదని భక్తులు సహకారం అందిస్తున్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మేడా

**రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త**



అనారోగ్యంతో బాధపడుతున్న మూడు కుటుంబాలకు సిఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి గురువారం తన కార్యాలయంలో పంపిణీ చేశారు. షేక్ సహానబేగంకు 65 వేలు, కల్లూరు రోశయ్యకు 60 వేలు, షేక్ కరిముల్లాకు 20 వేల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌డిసి డైరెక్టర్ గండికోట గుల్జార్‌బాషా, వైకాపా నేతలు గడికోట సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నవీన్, వడ్డే శ్రీను, మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.